




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 69 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 69 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur









# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 69 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 69 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఆ ఘటనలు చాలా వరకు మత ప్రమేయం లేనివే

పెన్ పవర్ డెస్క్:గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారి టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది .మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్

- మిగతా 7లో...

## ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చింది

- గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
- ఇన్నాళ్లుగా వేచి చూశాం.. ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

- మిగతా 7లో...



## భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో.. ఒక్క ఏపీకే 25 శాతం

- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీకి స్విస్ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రధానంగా చర్చ
- టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆహ్వానం
- విద్యా సంస్థల మధ్య సహకారంపైనా కీలక చర్చలు
- ఇండియా-జుఖీూా ఒప్పందంతో ఏపీకి ప్రయోజనమని లోకేశ్ ధీమా



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు బృందం స్విట్జర్లాండ్ కు తరలివెళ్లింది. ఈ క్రమంలో వారు స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జ్యూరిచ్‌లో సమావేశమయ్యారు. దీనిపై లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించడంపై ఈ భేటీలో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైల్వే, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ వంటి కీలక రంగాల్లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా లోకేశ్ వివరించారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్యా రంగంలోనూ సహకారంపై చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫార్మా, వైద్య పరికరాలు, స్టార్టప్‌ల రంగాల్లో స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఏపీలోని విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. దీని ద్వారా ఏపీకి చెందిన నిపుణులు, విద్యార్థులు, తెలుగు ప్రవాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే కుదిరిన ఇండియా-జుఖీూా (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఆఫీస్‌లో రాసలీలలు..

### డీజీపీ ర్యాంకు అధికారి బాగోతం

- మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు
- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియోలు వైరల్
- ఆఫీసులోనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు
- అవి మార్ఫింగ్ వీడియోలని ఖండించిన డీజీపీ
- ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సీఎం సిద్దరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ డీజీపీపై ఆరోపణలు

- మిగతా 7లో...




## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పొరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు
- అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:"ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పొరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు."ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం

- మిగతా 7లో...

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది.గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి

- మిగతా 7లో...

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



పెన్ పవర్ డెస్క్:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను

- మిగతా 7లో...

## వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్‌ను అరెస్ట్ చేస్తాం

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప,

- మిగతా 7లో...



## తొలిరోజే వందేభారత్ ట్రైన్‌లో చెత్త..

- ప్రతీ కోచ్ లో డస్ట్ బిన్ ఏర్పాటు.. అయినా సీటు దగ్గరే చెత్త పడేసిన ప్రయాణికులు
- వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ తప్పెవరిదంటూ ప్రశ్నించిన ఓ ప్రయాణికుడు
- సివిక్ సెన్స్ లేదంటూ తీవ్రంగా మండిపడుతున్న నెటిజన్లు

పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పిస్తుంటే వాటిని సరిగ్గా వాడుకోలేకపోతున్నాం.. కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాం.. అంటూ రైల్వే ప్రయాణికుడు ఒకరు సోషల్ మీడియాలో వాపోయాడు.

వివరాలు 7లో..

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన ఖతార్ బాధితరాలు వెంకటలక్ష్మి



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 19:** ఖతార్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి ఇటీవల ఇబ్బంది పడి కలెక్టర్ వారి చొరవతో స్వదే శానికి కు క్షేమంగా చేరుకున్న పి. వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి సోమవారం తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆమెతో ఖతార్ లో ఎదుర్కొన్న ఇబ్బందులు సంఘటన పూర్వా పరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఆమె తన బాధ చెప్పుకుంటూ అక్కడ ఎంత బాధ పడిందో, స్వదేశానికి వచ్చే ప్రయత్నం చేస్తే అక్కడివారు రూ 2 లక్షలు కట్టమన్నారని కడితే గాని పంపమని చెప్పడంతో ఖతార్ దేశంలో తన సోదరి ద్వారా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ గురించి తెలుసుకుని తన సోదరుణ్ణి కోనసీమ వలసదారుల కేంద్రానికి పంపించి సంప్రదించగా కెసిఎం బృందం సమస్యను తెలుసుకుని భారత రాయబార సంస్థతో సంప్రదింపులు జరిపి క్షేమంగా స్వదేశానికి తీసుకొనిరావడం జరిగిందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఈ కేసీఎం ఏర్పాటుచేయడం మాలాంటి ఇతర దేశాల్లో ఇబ్బందులు పడు తున్నటువంటి అనేక మందికి ఆపన్న హస్తం అందించి ఆపద్బాంధవుడుగా శ్రీరామ రక్షగా నిలిచిందని కన్నీటి పర్యంతమై జిల్లా కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోళ్ళ రమేష్,కె సత్తిబాబు, సఫియా, దుర్గ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ట్యాంక్ ప్రారంభించారే కానీ చుక్క నీరు సరఫరా చేయలేదు

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** జగ్గంపేటలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా వాటర్ ట్యాంక్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారే కానీ సుమారు మూడు నెలలు దాటుతున్న ఆ ట్యాంకు నుంచి చుక్కనీరు కూడా సరఫరా చేయలేకపోయారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు ఒమ్మి రఘురాం, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి విమర్శించారు. జగ్గంపేట వివేకానంద విద్యాసంస్థలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ ఇంటి పన్ను ఉన్న ప్రతీ ఇంటికి ఉచితంగా కుళాయి కనెక్షన్ ఇవ్వడమే జలజీవన్ మిషన్ అజెండా అన్నారు. జగ్గంపేటలో జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేశారని అయితే గ్రామంలోని అన్ని రోడ్లను పాడిచేశారని దీనిపై అప్పుడు అధికారులతో మాట్లాడితే ఒక నెల రోజుల్లో వీటిని పూడుస్తామని అధికారులు చెప్పారని కానీ ఈరోజుకు ఒక్కచోట కూడా వాటిని పూడ్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరన్న గడుస్తున్నా కాంట్రాక్టర్లు పట్టించుకోవడంలేదన్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే జగ్గంపేట సత్యవేణిపేటలోని సచివాలయం 1 ప్రాంతంలో నిర్మించిన ట్యాంక్, బోర్ వెల్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభింపచేశారన్నారు. ఇది జరిగి సుమారు మూడు నెలలు పైగా అవుతుందని ఈరోజుకి ఎమ్మెల్యే ప్రారంభించిన ట్యాంకు నుంచి ఒక్క కుళాయికి కూడా చుక్కనీరు రాలేదని ఆరోపించారు. నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ట్యాంకు ప్రారంభోత్సవం ఎందుకు చేశారని ప్రశ్నించారు. జగ్గంపేట గ్రామసభలో ఈ విషయం ప్రస్తావించానని ఆర్డబ్ల్యుఎస్ అధికారులను నిలదీస్తే పైపులైన్లు వేశామని కుళాయి కనెక్షన్ ఇవ్వాలని చెపుతున్నారన్నారు. దీంతో హరిజనపేటలో శీతాకాలంలో కూడా నీళ్లకు ఇబ్బందిపడే పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యధోరణి వీడాలని రఘురామ్ హితవు పలికారు.

# భిన్నత్వంలో ఏకత్వం ఉరుస్ షరీఫ్ గంధోత్సవం




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 19 :** పెద్దాపురం పట్టణ శివారున గల హజరత్ షేక్ మదీనా పాచ్చా, షా రహమతుల్లా ఔలియా వార్ల గంధోత్సవం ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు అత్యంత వైభంగా నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ లాయక్ ఆలీ తెలిపారు. హిందువులకు తొమ్మిది మూరల నవాబుగా, ముస్లింలకు నౌగజ్ వలీబాబాగా ప్రసిద్ధిగాంచిన ఈ ఉరుస్ ఉత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చి బాబాను దర్శించుకొని వారి కోర్కెలు నెరవేరాలని కోరుకుంటారు. 350 సంవత్సరాల చరిత్ర కల్గిన ఈ దర్గాకు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి బాబా ఆశీస్సులు అందుకుంటారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా కమిటీ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. జనవరి 20వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ముస్లిం అంజుమన్ వ్యవస్థాపకులు స్వర్గీయ యం.ఎ. సత్తార్ ఇంటి వద్ద నుంచి గంధం ఊరేగింపు మేళతాళాలతో బయలుదేరి దర్గాకు చేరుకుంటుంది. అనంతరం రాత్రి ఏడు గంటలకు హైదరాబాద్ వారిచే ప్రత్యేకంగా తయారు చేసిన పచ్చటి వస్త్రాన్ని బాబా వారికి అలంకరించి ఖురాన్ పఠనంతో గంధాన్ని బాబా సమాధికి పూస్తారు. బాబాకు పూసిన గంధాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, గారు, కనకాల మహాలక్ష్మి సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ లలితా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్, వైయస్ఆర్సీపీ నాయకులు ముప్పన వీర్రాజు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, సయ్యద్ బీబీ అమీనా, తదితరులు హాజరుకాన్నట్లు ఆయన తెలిపారు.

# బాదిత కుటుంబానికి న్యాయం చేయాలి బిఎస్పీ డిమాండ్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి19:** గత నెలలో రాజోలు లో మైనర్ బాలిక మృతి ముద్దాయిలను అరెస్టు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నేతలు డిమాండ్ చేసారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ అధికారివారిని బిఎస్పీ నేతలు కలిసారు. గత నెలలో రాజోలు లో మైనర్ బాలిక మృతి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ముద్దాయిలను ఇంకా అరెస్టు చేయకపోవడంపై జిల్లా ఎస్పీని కలిసి ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలాగా సహకరించాలని పలు అంశాలపై ఎస్పీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు రాష్ట్ర కార్యదర్శి బత్తుల లక్ష్మణరావు జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే, పట్నాల విజయ్ కుమార్, సత్యనారాయణ, కోణాల ప్రకాష్, కాండ్రేగుల గంగరాజు సాకా రాజారావు అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరిమోహన్ బాబు వాకపల్లి హరీష్ కుమార్ ఆకుమర్తి భూషణం, జనిపెల్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగ సమిష్టి కృషితో జగ్గన్న తోట ప్రభల తీర్ధం విజయవంతం



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 19:** రాష్ట్ర ప్రభుత్వం జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి కృషితో ప్రభల తీర్థం విజయవంతమైందని కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు వీరం శెట్టిసతీష్ అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా జగ్గన్నతోట ప్రభల తీర్థానికి సుమారు 4.నుండి 5 లక్షల మంది భక్తులు హాజరయ్యారని వీరందరినీ క్రమ బద్దీకరించేందుకు పోలీస్ యంత్రాశీగం మంచి చర్యలు చేపట్టిందని సతీష్ పేర్కొన్నారు. పోలీసు విభాగంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డి.ఎస్.పి.సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో పి.గన్నవరం సి.ఐ, ఆర్.భీమరాజు నేతృత్వంలో సిబ్బందికి తగిన ఆదేశాలు ఇచ్చి, ముందస్తు ప్రణాళికతో తీసుకున్న చర్యల వల్ల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ జరిగిందన్నారు. .ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తున్న భీమరాజులాంటి అధికారికిసంక్రాంతి పండగలో 470 సంవత్సరాల విశిష్టత కలిగిన జగ్గన్న తోట ప్రభల తీర్ధం తొలిసారి రాష్ట్ర పండుగగా ఈ ఏడాది జరుపుకుందన్నారు. పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రరాజు భీమరాజు నేతృత్వంలో ముందస్తు చర్యలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ,ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభల తీర్థాన్ని శాంతి యుతంగా నిర్వహించడంలో సఫలీకృతులయ్యారు..ఈ సందర్భంగా కోనసీమ ఆహారనిధి వ్యవస్థాపక అధ్యక్షుడు వీరంశెట్టి సతీష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజును దుశాలువ కప్పి, డొక్కా సీతమ్మ కోనసీమ ఆహారనిధి జ్ఞాపిక అందచేశారు..యువతరానికి ఉపయోగపడే కార్యక్రమాలు రూపొందిస్తే నేనెపుడు ముందు ఉంటానని భీమరాజు తెలిపారు..ఈ కార్యక్రమంలో పవన్ గంగరాజు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించాలి

## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 19 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో అందిన అర్జీలను సకాలంలో, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్‌తో పాటు జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీఓ పి.వాసుదేవరరావు తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 268 అర్జీలు స్వీకరించారు.వీటిలో ముఖ్యంగా: బియ్యం కార్డు మంజూరు, సవరణలు
పించన్లు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు
ఆక్రమణలు తొలగింపు,డ్రైన్లు, కాలువల పూడిక తొలగింపు,పారిశుధ్యం
వంటి అంశాలపై వినతులు అందాయి.

ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా అపూర్వ భరత్ మాట్లాడుతూ,పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ప్రజా సమస్యలను బాధ్యతతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే రెవెన్యూ శాఖ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నామని,జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు.అర్జీల పరిష్కా రంలో క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.రెవెన్యూ క్లినిక్‌కు 73 అర్జీలురెవెన్యూ అంశాల పరిష్కారం కోసం సోమవారం పీజీఆర్ఎస్‌లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె. శ్రీరమణి తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ క్లినిక్‌లోరీ సర్వేభూముల వివరాల ఆన్‌లైన్ నమోదు,22-ఏలోని భూములు
సర్వే నెంబర్లుఇతర రెవెన్యూ అంశాలు
పై మొత్తం 73 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు. కార్యక్ర మం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు,అన్ని మండలాల తహసీల్దార్లు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 19:** కోనసీమ ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయం గా పేరొందిన అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ కమిటి ప్రమాణ స్వీకారం జరిగింది.
డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం అంతర్వేదిలో జరిగిన లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ లు కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేసిన దెందుకూరి రమేష్ (రాంబాబు రాజు) కు, కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే జరగబోయే స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కమిటీకి ఎంపీ హరీష్ బాలయోగి సూచించారు.

# ఆదిత్య యూనివర్సిటీ సి ఎస్ ఇ విభాగంలో గెస్ట్ లెక్చర్

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 19**:గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం "వన్ క్లిక్ టు కయాస్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అవేర్నెస్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫర్మేషన్ ప్రొటెక్షన్ మేనేజర్గా సేవలందిస్తున్న ఈ. రామకృష్ణ చైతన్య రిసోర్స్ పర్సన్గా వ్యవహరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ గెస్ట్ లెక్చర్లో సైబర్ ప్రపంచంలో మానవ ప్రవర్తన పాత్ర, ఒక చిన్న నిర్లక్ష్యం లేదా తప్పు క్లిక్ వల్ల కలిగే సైబర్ ముప్పులు, సోషల్ ఇంజనీరింగ్ దాడులు, ఫిషింగ్, మాల్వేర్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వాస్తవ ఉదాహరణల ద్వారా సైబర్ భద్రతపై జాగ్రత్తలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొని, సైబర్ అవగాహనకు సంబంధించిన కీలక అంశాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్.ఇ విభాగాధిపతి ండా. టి. సుధారాణి మాట్లాడుతూ, "వన్ క్లిక్ టు కయాస్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అవేర్నెస్" అనే గెస్ట్ లెక్చర్ ద్వారా విద్యార్థులు సైబర్ భద్రతలో మానవ ప్రవర్తన యొక్క కీలక పాత్రను స్పష్టంగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం లేదా తప్పు క్లిక్ వల్ల



ఏర్పడే సైబర్ ముప్పులు, ఫిషింగ్, సోషల్ ఇంజనీరింగ్ దాడులు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు డిజిటల్ భద్రతపై జాగ్రత్తలను పెంపొందించుకుని, భవిష్యత్తులో సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన టెక్నాలజీ వినియోగానికి సిద్ధమవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సెలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-చాన్సెలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సెలర్ (అకాడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్-చాన్సెలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. ఎం.వి. రాజేష్, కోఆర్డినేటర్లు డా. వి. రవికిషోర్, బి. హేమ నాగమణి, ఆర్. పద్మశ్రీ మరియు సి.ఎస్.ఇ విభాగ అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూటమి ప్రభుత్వానికి దోపిడీకి అడ్డగా మారిన వాడపల్లి వెంకన్న క్షేత్రం

* వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**రావులపాలెం పెన్ పవర్ జనవరి 19:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కూటమి ప్రభుత్వం దోపిడీకి అడ్డాగా మారిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు.

రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నకిలీ టికెట్ల స్కాంలో ఒకరిపై మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి మిగిలిన వారిని కాపాడుతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. అలాగే ఆత్రేయపురం సంక్రాంతి సంబరాల పేరుతో జరిగిన ఖర్చులపై ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఎంత, చందాల రూపంలో వచ్చిన మొత్తం ఎంత అన్న వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

సంక్రాంతి సంబరాల్లో స్థానిక ఎంపీపీ, జడ్పీటీసీల ప్రోటోకాల్ పాటించలేదని ఆయన ప్రశ్నించారు.

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19**: స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఉచిత అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ వారం దాత పెద్ద రాంబాబు మనవడు, జీను వెంకటేష్ రాఘవీ దంపతుల కుమారుడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలా మహేష్, బద్ధి సురేష్, జీను సోంబాబు, నలమాటి ఆనంద్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు బియ్యం బస్తాలు, నగదు పంపిణీ




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** జగ్గంపేట మండలం గుర్రంపాలెం పంచాయతీ సగర పేట, గుర్రంపాలెం గ్రామాలలో పలు పేద కుటుంబాలకు గుర్రంపాలెం పంచాయతీ జనసేన అధ్యక్షులు గాది నాగరాజు తన సొంత ఖర్చుతో బియ్యం బస్తాలు, నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా సగరపేటలో ఉన్న భగీరథుని విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పేదలకు బియ్యం బస్తాలు, నగదు అందజేసారు. సహృదయంతో పేదలకు తన సొంత ఖర్చుతో బియ్యం బస్తాలు, నగదు పంపిణీ చేసిన గుర్రంపాలెం పంచాయతీ జనసేన అధ్యక్షులు గాది నాగరాజుని తన సొంత ఖర్చుతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆయనను అభినందించారు. గాది నాగరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సహాయ గుణంతో, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సహకారంతో ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సహాయం అందించడంలో తాను ఎప్పుడు నా వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర పేట జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న జడ్పీ సర్వసభ్య సమావేశం

## జడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు

**కాకినాడ, పెన్ పవర్,జనవరి 19:**ఈనెల 21వ తేదీన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ సర్వసభ్య (బడ్జెట్) సమావేశం మరియు స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలోఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య (బడ్జెట్) సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగామధ్యాహ్నం 2.15 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకుఒకటి నుంచి ఏడో స్థాయి సంఘాల (స్టాండింగ్ కమిటీ) సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలలోజడ్పీ 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ పై సమీక్షఆయా శాఖలు అమలు చేయనున్న పథకాలపై సమీక్షకమిటీ అధ్యక్షులు ప్రతిపాదించే ఇతర అంశాలపై చర్చజరగనున్నట్లు వెల్లడించారు. ఈసమావేశాలకు,ప్రజాప్రతినిధులు (ఎక్స్ అఫిషియో సభ్యులు), సభ్యులు,శాశ్వతఆహ్వానితులు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సంబంధిత సభ్యులు తప్పక హాజరు కావాలని జడ్పీ సీఈవో కోరారు.

# కాకినాడ జిల్లాలో రబీ సీజన్‌కు సరిపడా యూరియా

**యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ స్పష్టం**

**కాకినాడ, పెన్ పవర్,జనవరి 19 :**కాకినాడ జిల్లాలో దాళ్వా2025 (రబీ సీజన్) పంటలకు అవసరమైన యూరియా సరిపడా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ తెలిపారు. జిల్లాలో జనవరి నెల వరకు అన్ని రకాల పంటలకు గాను 23,497 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 18,838 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు. 19-01-2026 నాటికి జిల్లాలో మొత్తం 4,996 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలుఉన్నాయని వివరించారు. ప్రస్తుతం యూరియా నిల్వలు ఇలా ఉన్నాయని తెలిపారు:

ప్రైవేటు రిటైల్ డీలర్లు 2,628 ఎంటి ఎస్,పీఏసీఎస్ 627 ఎంటీఎస్
రైతు సేవా కేంద్రాలు 1,009 ఎంటి ఎస్
ప్రైవేటు హోల్‌సేల్ డీలర్లు ఎంటీఎస్
ఏపీ మార్క్‌ఫెడ్ 689 ఎంటీఎస్

వీటన్నింటి కలిపి మొత్తం 4,996 ఎంటీఎస్ యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఎలాంటి ఎరువుల కొరత లేదని, రాబోయే పంట కాలంలో కూడా యూరియాకు ఇబ్బంది ఉండదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో బస్తాపై ముద్రించిన ఎంఆర్పీ ధరను పరిశీలించి, అదే ప్రకారం ధర చెల్లించి, తప్పనిసరిగా డీలర్ నుండి రసీదు పొందాలని సూచించారు. అలాగే, సాంకేతికంగా అభివృద్ధి చేసిన నానో యూరియా,నానో డీఏపీ ఎరువులను కూడా అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలలో 702 లీటర్ల నానో యూరియా నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇవి సంప్రదాయ ఎరువులకు శాతం 100 ప్రత్యామ్నాయమని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తు న్నాయని తెలిపారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి,కృత్రిమ కొరత సృష్టించినా,ఎరువులను మళ్లింపు చేసినా,ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా,వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు.

# ఘనంగా ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలు



* వేమన రచనలు సమాజానికి దారిదీపం ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 19 :**తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయవాది, ప్రజాకవి,సంఘ సంస్కర్త యోగివేమన తెలుగు ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. సోమవారం ప్రజాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్రాజ్) ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్,డీఆర్ఓ వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు,కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె. శ్రీరమణి తదితరులు యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అపూర్వ భరత్ మాట్లాడుతూ, మానవు లను సన్మార్గంలో నడిపించే శక్తి వేమన పద్యాలకు ఉందన్నారు. వేమన రచనలు తెలుగు సాహిత్యానికి సరికొత్త దిశను చూపాయని,తన రచనా నైపుణ్యంతో సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయవాది,ప్రజాకవి,సంఘ సంస్కర్తగా యోగివేమన చిరస్థాయిగా గుర్తుండిపోతారని తెలిపారు. మత విశ్వాసాలు,మూఢ నమ్మకాలను నిరసిస్తూ సమానత్వం,నైతికత, మానవత్వ విలువలను తన పద్యాల ద్వారా ప్రజల్లోకి తీసుకువచ్చిన మహనీయుడు యోగివేమన అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో కె.ఎస్.వి.కాశీ విశ్వేశ్వరరావు,కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ రావు,సెట్రాజ్ సిబ్బంది గౌతమ్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ అభివృద్ధిలో మరో ముందడుగు

**జగన్నాథపురంలో బోటింగ్ అభివృద్ధిపై సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలన**



**కాకినాడ పెన్ పవర్, జనవరి 19:**కాకినాడ నగరాన్ని పర్యాటకవినోద కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మరో కీలక ముందడుగు వేశారు. బ్రిటిష్ పాలన కాలం నుంచే ప్రాధాన్యత కలిగిన కాకినాడను, 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ పథకం కింద ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన సమగ్ర ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి, సుమారు రూ.1000 కోట్ల నిధులతో కాకినాడ నగరాభివృద్ధికి అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే వనమాడి పేర్కొన్నారు. సోమ వారం కాకినాడ నగరంలోని జగన్నాథపురం ప్రాంతంలో రెండు వంతెనల మధ్య ఉన్న స్థలాన్ని నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్ అసోసియే షన్ అధ్యక్షులు బలరాం నాయుడుతో కలిసి బోటింగ్ అభివృద్ధిపై చర్చించారు. పర్యాటక, క్రీడా,వినోద వసతులతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని బోటింగ్ వంటి కార్యక్రమాలను విస్తరించాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతాన్ని అనువైనదిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే కాకినాడ పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్య నారాయణకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వనమాడి, అధికారులతో సమన్వయంతో పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కమిషనర్ కె.టి. సుధాకర్,ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఇఈ ఆదినారాయణ,ఆర్కిటెక్ట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరన్నబాబు ను దర్శించుకున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట, పడన్ పవర్, జనవరి, 19:**ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక త ను అలవర్చుకోవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.

మండల పరిధి వాకలగరువులో పేరాబత్తుల కాసుబాబు స్వగృహంలో నిర్వహించిన వీరన్న బాబు సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎం.పిటిసి. వాకపల్లి దొరబాబు, అంబాజీపేట సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, పేరాబత్తుల రాము, నిమ్మకాయల నరసింహారావు, తిక్కా ప్రకాష్, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

* పశు వైద్యాధికారి ఈ శ్రీనివాస్





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 19:**ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండలంలోని నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్యాసిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని గండేపల్లి పశు వైద్యాధికారి ఈ శ్రీనివాస్ తెలిపారు. ఉచిత పశు వైద్య శిబిరంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన గండేపల్లి లో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా నిర్వహించే ఈ శిబిరాలను పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో ముఖ్యంగా గర్భకోసవ్యాధులకు చికిత్స, పశువులకు నట్టల నివారణ తదితర వాటిపై వైద్యం చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దాన్లో భాగంగానే గండేపల్లి లో నిర్వహించిన ఉచిత పశువైద్యాలయంలో 30 పశువులకు గర్భకోసవ్యాధుల చికిత్సలు, 70 పశువులకు నట్టాల నివారణ తో పాటు మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి ఇన్చార్జ్ రామకృష్ణ, ఎలా మాటి కాశి తదితర నాయకులతో పాటు పాడి రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ, నైతిక విలువలపై ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్. శ్రీనివాస్

**కాజులూరు, పెన్ పవర్, జనవరి 19 :**పర్యావరణ పరిరక్షణపై అవగాహన, నైతికమానవతా విలువల పెంపకం లక్ష్యంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్లు కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్. శ్రీనివాస్ తెలిపారు. ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు ఈ నెల 21, 23 తేదీల్లోఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ (నైతిక మరియు మానవతా విలువలు),ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (పర్యావరణ విద్య) అనే అంశాలపై పరీక్షలు నిర్వహించ నున్నట్లు ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు. 21వ తేదీ (బుధవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకునైతిక మరియు మానవతా విలువలు పరీక్ష జరుగు తుందని తెలిపారు. 23వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకుపర్యా వరణ విద్య పరీక్ష నిర్వహించ నున్నట్లు స్పష్టం చేశారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థుల్లోపర్యావరణ పరిరక్షణపై అవగాహన,నైతికత, మానవతా విలువలు,సామాజిక బాధ్యత,పెంపొందించడమే లక్ష్యమని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్షలకు విద్యార్థు లందరూ తప్పని సరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ పరీక్షలకు హాజరు కాని విద్యార్థులను రానున్న పబ్లిక్ పరీక్షలకు అనుమతించ బోమని స్పష్టంగా హెచ్చరించారు. పర్యా వరణ సంరక్షణ,మంచి విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం, తీర్థం

## ప్రత్యేక ఏర్పాట్లుపై సమీక్ష

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 19:** కోనసీమ జిల్లాకే తలమాని కంగా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచే సియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. . సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు కళ్యాణ ఉత్సవాల నిర్వహణపై మూడవ దఫా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ భక్తుల సౌకర్యాలు త్రాగునీరు బారికేడింగ్ మరుగుదొడ్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు, వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్టీసీ భక్తుల రాక పోకల కొరకు ప్రత్యేకంగా 125 బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాల కేటాయింపు ట్రాఫిక్ నియం త్రణ, మార్గదర్శక బోర్డులు లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. భక్తుల రక్షణ, భద్రత కొరకు పోలీస్ బందోబస్తు ప్రణాళిక రచించాలన్నారు. డ్రోన్ కెమెరాలు సీసీటీవీ నిఘా వ్యవస్థల నడుమ పర్యవేక్షణ చేపట్టా లన్నారు. అగ్నిమాపక శాఖ సన్నద్ధత ఏర్పాట్లు, 6 చోట్ల వైద్య శిబిరాలు, వైద్య సదుపాయాలు అంబులెన్సులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. రథోత్సవం కల్యాణోత్సవం, చక్రస్నానం, తెప్పోత్సవ, ఈవెంట్లు ఘనంగా నిర్వహించాలన్నారు. సుమారు 380 పారిశుధ్య కార్మికులతో పారిశుధ్యం, శుభ్రత కొరకు చెత్త సేకరణ డంపింగ్ నిర్వహణ పక్కాగా నిర్వ హించాలన్నారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా తాగునీరు సరఫరా వంటి చర్యల ద్వారా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం పూర్తి సమ న్వయం వహించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కొరకు రెండు రాష్ట్రస్థాయి విపత్తుల స్పందన నిర్వహణ బృందాలు నియ మించామన్నారు. దేవాదాయ శాఖ, పోలీస్, ఆర్టీసీ, వైద్య, శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమన్నారు. ప్రచారం సమాచార వ్యవస్థ భక్తులకు అవసరమైన సమాచారం కోసం అనౌన్స్‌మెంట్లు, హెల్ప్‌డెస్కులు, రెండు కమాండ్ కంట్రోల్ రూమ్ లు నిర్వహించా లన్నారు. ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో భక్తుల రక్షణ, అన్నదానం, దర్శన ఏర్పాట్లు, సాగర సంగమ ప్రాంతంలో భద్రతా ప్రణాళిక 1300 మంది పోలీసులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహోత్సవం జరగాలని సూచించారు. గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు తమ అనుభవాన్ని జోడించి ప్రశాంత వాతావరణంలో కళ్యాణోత్సవాలు విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కే. మాధవి, ఆర్డిఓ లు పి శ్రీకర్ దేవరకొండ అఖిల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాట్ల సుబ్బరాజు ఇటీవలే గుండెపోటుతో మరణించారు. సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు సుబ్బరాజు కుమారుడు భార్యను కుటుంబాన్ని పరామర్శించి సుబ్బరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, మండపాక అప్పన్న దొర, మండపాక చిన్న, మండపాక వెంకటేశ్వరరావు, మండపాక శ్రీ బాబు, జనసేన జగ్గంపేట మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, కిర్లంపూడి జనసేన పార్టీ అధ్యక్షులు ఉలిసి అయిరాజు, మండపాక పాపారావు, అడబాల సత్యనారాయణ, సుబ్బరాజు కుటుంబ సభ్యులు దాట్ల రమేష్, దాట్ల సతీష్, దాట్ల గోపిరాజు, మంతెన శ్రీహర్ష, మంతెన సంకుబాబు, దంతులూరి కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19**: జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన బుర్రి లక్ష్మణరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని సోమవారం మాజీమంత్రి, వైసీపీ జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ లక్ష్మణరావు కుటుంబీకులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే కాండ్రేగుల గ్రామానికి చెందిన వరుపుల సత్యవతి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఇర్రిపాక సర్పంచ్ తీర్రి దేవి వీరబాబు, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న, జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, వరుపుల సూరిబాబు, పాలెం గ్రామ సర్పంచ్ అడబాల సుబ్బారాయుడు, కాండ్రేగుల సర్పంచ్ బచ్చల ఏసుబాబు, భూమాడి గణపతి, అచ్చిరాజు, అడబాల నాగు తదితరులు ఉన్నారు.

## మహిళల ఖాతాలో డబ్బులు వేసేది ఎప్పుడు

### ఆర్పిఐ పులి ప్రసాద్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల ఖాతాలో నెలకు 1500 రూపాయలు వేస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసారని వాగ్దానం చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటికీ ఆ ఊసే ఎత్తడం లేదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో 45 సంవత్సరాలు దాటిన మహిళలకు సంవత్సరానికి 18 వేల రూపాయలు సంక్రాంతి పండుగ ముందుగా మహిళల అకౌంట్ లోకి పడేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు వేస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాల గడిచిపోయిన ఇప్పటికి ఆ మహిళలు అకౌంట్లో అమౌంట్ వేయడానికి ప్రభుత్వానికి ఇప్పటికీ చిత్తశుద్ధి కలగలేదని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ ఇప్పటికే రూ. 36వేలు నష్టపోయారని మహిళల ఖాతాలోకి ఎప్పుడు 1500 జమ చేస్తారో ప్రభుత్వం వివరణ ఇవ్వాన్నారు. గడిచిపోయిన రెండు సంవత్సరాల డబ్బులు కలిపి మహిళలు ఖాతాలో వెయ్యాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# గండేపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం




## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామటిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ

**గండేపల్లి పెన్ పవర్, జనవరి 19 :** గండేపల్లి గ్రామంలో పశు వైద్య అధికారి ప్రగడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి పశువులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనవరి 19 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది, దీని ద్వారా పశువులకు ఉచితంగా పరీక్షలు, మందులు, టీకాలు అందిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తోంది అని అన్నారు. ఈ శిబిరాల్లో అంతర పరాన్నజీవుల నివారణ మందులు ఇవ్వడం, వ్యాధుల నియంత్రణ, పశువుల ఉత్పాదకత పెంపు లక్ష్యంగా వైద్య బృందాలు పనిచేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పశువులకు పాములమందు వాడకం, గర్భకోసవ్యాధి నివారణ చికిత్స గురించి, ఇన్సూరెన్స్ గురించి, ఎస్ ఎస్ ఎస్ సమన్ గురించి, ప్రభుత్వం రైతులకు అందిస్తున్నపథకాలు,రాయితీలు, లోన్లు గురించి పలు విషయాలు తెలియజేశారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుని అన్ని విధాల ఆదుకుంటుందని ముఖ్యంగా పాల రైతుకు ప్రభుత్వం పరంగా వచ్చే అన్ని పథకాలు రైతులకు అందేలా పోతుల మోహనరావు, జ్యోతుల నెహ్రూ కృషి చేస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యలమాటి కాశి, పైల వెంకన్న, మాగంటి బాబి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన వాసంశెట్టి సత్యం

## రైతుల ఆర్థిక పరిపుష్టికి పశు సంపదే పునాది

## పశు సంరక్షణపై కూటమి ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ



కే.గంగవరం, పెన్ పవర్, జనవరి 19 :
గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పశు సంపద పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు.కే.గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్,పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ,కూటమి నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పశువు ల ఆరోగ్యం కాపాడితేనే రైతు కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని,పశు వ్యాధుల నివారణకు ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సకాలంలో వైద్య సేవలు అందకపోవడం వల్ల రైతులు ఆర్థికంగానష్టపోతున్నారని,ఆ సమస్యకు పరిష్కారంగా కూటమి ప్రభుత్వం ఈ నెల 19 నుంచి 31 వరకు ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ శిబిరాల ద్వారా పశువులకు ఉచిత వైద్య పరీక్షలు
టీకాలు,మందుల పంపిణీ
పోషకాహారంపై అవగాహన
కల్పించబడుతుందని వివరించారు.పశు ఆరోగ్య శిబిరాల వల్ల పశు వుల మరణాలు తగ్గి,పాల ఉత్పత్తి పెరిగి, రైతుల ఆదాయం గణనీయంగా వృద్ధి చెందుతుందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని, గ్రామీణాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వాసంశెట్టి సత్యం తెలిపారు.పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ మాట్లాడుతూ, పశు సంరక్షణ కోసం ప్రభుత్వం ఈ ఉచిత శిబిరాలు నిర్వహిస్తోందని,పాడి సంపద కలిగి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్,తోట వెంకన్న, కూటమి పార్టీ నాయకులు, వైద్య అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ ను కలిసిన వైసిపి నేత రమణారావు



**అల్లవరం,పెన్ పవర్,జనవరి19**మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ను ఆయన కుమారుడు ముద్రగడ గిరిబాబును సోమవారం కిర్లంపూడి లోని ఆయన స్వగృహంలో వైసిపి నాయకుడు కుంచే రమణారావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పద్మనాభంను ఆ కుమారుడు గిరిబాబు లను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గత వైసిపి ప్రభుత్వ సంక్షేమాన్ని గుర్తుచేస్తూ సంక్షేమ పాలన అందించేందుకు మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ముద్రగడ తనను కలిసిన నాయకులకు సూచించారు. ముద్రగడను కలిసిన వారిలో వైసిపి స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్భూషణ్,వేగిరాజు సాయిరాజు,తోట శ్రీను,బెజవాడ సత్తిబాబు,భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, నాయకులు దేవరపల్లి నరేష్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,ఎం.వినోద్,పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ గౌరీ శంకరుల ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

### -ముదునూరి మురళీకృష్ణంరాజు




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్ జనవరి 19:** శ్రీ గౌరీ శంకరుల ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో శ్రీ గౌరీ శంకరుల 89వ వార్షికోత్సవ మహోత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కార్యక్రమానికి 25 వేల రూపాయలు విరాళం శ్రీ గౌరీ శంకరుల ఆలయ కమిటీ సభ్యులకు మురళీకృష్ణంరాజు చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బలిజి వీర్రాజు,కంటపరెడ్డి వీర్రాజు,జనపరెడ్డి ముసలయ్య,చెన్నాడ రాజు,దండ చిన్నారావు,మట్ట లక్ష్మణరావు,మంతెన రమణ,పిట్టి లోవరాజు,గరగ లోవరాజు,,ఇనుపకుర్తి వీరబాబు,మట్ట లోవరాజు,జువ్వల శివ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 19:** జగ్గంపేట మండలంలోని జగ్గంపేట గ్రామంలో ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఆరోగ్య, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి అన్నారు. సోమవారం జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జగ్గంపేటలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సి)తొలగించడం జరిగిందని ఆపై జగ్గంపేటలో ఉన్న అదే సి హెచ్ సి ని గండేపల్లి మండలం జెడ్.రాగంపేటకు తరలించడం వల్ల నేడు జగ్గంపేట గ్రామం పూర్తిగా ప్రభుత్వ వైద్య సేవల నుంచి దూరమైందన్నారు. సుమారు 24వేల మంది జనాభా కలిగిన పెద్ద గ్రామంలో ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి కూడా లేకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ రోజు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రాజపూడి పీహెచ్ సి కి వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. జగ్గంపేటలో పీహెచ్ సి లేకపోవడం వలన జగ్గంపేట మండలంలో రింగ్ రోడ్డు గ్రామాలన్నీ రామవరం తదితర గ్రామాలు ఎన్నో వ్యయ ప్రయాసలతో రాజపూడి వెళ్ళవలసిన పరిస్థితి అని అన్నారు. పీహెచ్ సి ఉండడం వల్ల గర్భిణీ స్త్రీలకు నిత్యం వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవ సేవలు, చిన్నపిల్లలకు టీకాలు, పోషణ కార్యక్రమాలు, జ్వరం, వైరల్ ఫీవర్, డయేరియా వంటి సాధారణ రోగాలకు తక్షణ చికిత్సలు, షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ అందుతుందన్నారు. పేద ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం గ్రామస్థాయిలోనే జరిగేవి అన్నారు. ఈ రోజు పీహెచ్ సి లేకపోవడం వల్ల చిన్న అనారోగ్యాలకే ప్రక్క మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి అని, అత్యవసర సందర్భాల్లో విలువైన ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు.

ఇది ప్రజల ఆరోగ్య హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తుందని అన్నారు. జగ్గంపేట గ్రామంలో వెంటనే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) ఏర్పాటు చేయాలని, పాత సి హెచ్ సి భవనంలో అయినా వెంటనే వైద్య సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ అంశం మీద బుధవారం జరిగే జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సమస్యపై దృష్టి సారించి పిహెచ్ సి ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమాలకు పాలనా యంత్రాంగమే బాధ్యత వహించాలని, ప్రజల ప్రాణాల కోసం రాజీ పడేది లేదన్నారు. కార్యక్రమంలో వై యస్ ఆర్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## జొన్నాడలో ఘనంగా వేమన జయంతి వేడుకలు.



**ఆలమూరు,పెన్ పవర్,జనవరి19;**భాషలో, భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత యోగి వేమనదని జొన్నాడ రెడ్డి వేమన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మేడపాటి రామారెడ్డి,రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. వారి ఆధ్వర్యంలో ఆలమూరు మండలంలోని జొన్నాడలో సోమవారం వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగి వేమన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన పద్యం ఒకటైనా రాని తెలుగువారు ఉండరని, తెలుగు జాతి ఉన్నంతకాలం వేమన పద్యాలు ప్రజల నాలుకలపై నిలిచే ఉంటాయన్నారు. అలాగే తెలుగు నేలపై నడయాడిన వేమన తెలుగు సాహిత్యానికి ఒక కొండగుర్తుగా నిలుస్తారని సమాజంలోని అన్ని అసమానతలు పోయి మనుషులు మానవీయంగా ఎదగాలని వేమన కోరారని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి అప్పారెడ్డి, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారయణ రెడ్డి(దొరబాబు), తాడి శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ కట్ట శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, తాడి వెంకన్నబాబు, కర్రి గంగిరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, మల్లిడి సూర్రెడ్డి, వెలగల మౌళి ప్రకాష్ రెడ్డి, నల్లమిల్లి జ్యోతిరెడ్డి, గొలుగూరి బుచ్చిరెడ్డి, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డి.ఫారం భూములు లబ్ధిదారులకు ఇప్పించాలని వినతి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19;**ఆలమూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 501 నుండి 520 వరకు సుమారు 171 మంది షెడ్యూల్ కులాలకు చెందిన పేద రైతులకు 1977 లో ప్రభుత్వం ఇచ్చిన డి.ఫారం భూముల పట్టాలను కౌలు రైతుల నుంచి స్వాధీనం చేసుకుని, తిరిగి ఇప్పించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన బాధిత రైతులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ సెల్ లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పేద రైతులకు ఇచ్చిన డి.పట్టా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందేవారన్నారు. అయితే కొంతకాలంగా పంట దిగుబడులు తగ్గడంతో పేద రైతులు తమ భూములను స్థానిక కొమరాజులంక రైతులకు కౌలుకి ఇచ్చి జీవనోపాధి కోసం పనులు వెతుక్కుంటూ వలస పోవడం జరిగిందన్నారు. తరువాత పేద రైతులు గ్రామాలకు తిరిగి వచ్చి ఏళ్ల తరబడి తమ భూములను అప్పగించాలని కౌలు రైతులను అడుగుతుంటే ఇవ్వకపోగా, తెల్ల కాగితాలపై సంతకాలు, వేలిముద్రలు వేయించుకుని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అలాగే పంట భూముల్లోకి వెళుతుంటే అడ్డుకుంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ వారికి, రెవెన్యూ సిబ్బందికి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ వారికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేదని కావున బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు యాళ్ల విష్ణువర్ధన్ రాజు, నేతల రాజారావు,గూటం గంగరాజు, దాసరి దాసు, దిడ్డి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఊడుగులమ్మవారిని దర్శించుకున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 19!**ఆలమూరు మండలం మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ ఊడుగులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ పెద్దలు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. జాతర, తీర్థ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టమన్నారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పించిన గ్రామస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

### మరుగుదొడ్లు, తాగునీరు, హాట్ వాటర్‌పై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 19 :**జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, హాట్ వాటర్, ఇతర మౌలిక వసతులు మెరుగు పరచేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారు లను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు,ఆయా సంక్షేమ శాఖ అధికారులు,వసతి గృహాల ప్రిన్సిపల్స్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రంగా, సక్రమంగా నిర్వహించేలా నిరంతరపర్యవేక్షణ ఉండాలని తెలిపారు.విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వసతి గృహాల్లో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని విద్యార్థులకు వేడి నీరు (హాట్ వాటర్) అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.రానున్న పరీక్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు.శిథిలావస్థలో ఉన్న భవనాలు, మరమత్తుల అవసరం, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అంశాలపై ఈ నెల చివరి నాటికి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలోజిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్,ఇన్చార్జ్ బీసీ సంక్షేమ అధికారి జి. శ్రీనివాసరావు,ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ వెంకటపతి రాజు,అలాగే ఆయా సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ముద్రగడను కలసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి నాయకులు.



**కిర్లంపూడి,పెన్ పవర్ జనవరి19:**మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీకమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను, ఆయన కుమారుడు ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును ,సోమవారం సాయంత్రం కిర్లంపూడి ముద్రగడ నివాసంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఆధ్వర్యంలో ముద్రగడ కుమారుడు ముద్రగడ గిరిబాబుకు దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వపాలనా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, గత వైసిపి ప్రభుత్వ సంక్షేమాన్ని గుర్తుచేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన అందించేందుకు మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ముద్రగడ పద్మనాభం తనను కలిసినన నాయకులకు సూచించారు. ముద్రగడను కలిసిన వారిలో వైసిపి

స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు తోట శ్రీను, బెజవాడ సత్తిబాబు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, దేవరపల్లి నరేష్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,ఎం. వినోద్,పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వరుపుల తమ్మయ్యబాబు ఆకస్మిక మృతి తీరనిలోటు.

**-ప్రత్తిపాడు వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 19**:ఏలేశ్వరం మాజీ ఎంపీపీ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు, వరుపుల తమ్మయ్యబాబు ఆకస్మిక మృతి తీరనిలోటని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.తమ్మయ్యబాబు పెద్ద కార్యం సందర్భంగా పత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆయన నివాసానికి వెళ్లి తమ్మయ్యబాబు చిత్రపతం ముందు పూలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం తమ్మయ్య బాబు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని గిరిబాబు



సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయాలి

**-కిమ్స్ సీఏవో రఘు**

**అమలాపురం/ అల్లవరం, పెన్ పవర్, జనవరి 19**:చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయాలని అమలాపురం కిమ్స్ సీఏవో రఘు కోరారు. తెలుగు భాష సాహిత్య సంస్కృతుల సమ్మేళనం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాషాభిమానులను ఏకం చేసి ఒక అద్భుత ఘట్టమని, దేశ విదేశాల నుండి ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, పండితులు హాజరుకానున్నారని, ఈ వేడుకలలో అందరూ భాగస్వాములై తెలుగు భాష వికాసానికి



తోడ్పడాలని కిమ్స్ యాజమాన్యం కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రపంచ తెలుగు మహాసభల లో ప్రముఖుల తో పాటు కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్వపు శాసనమండలి సభ్యులు కలిదిండి రవి వర్మ, కిమ్స్ ప్రెసిడెంట్, రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ ఛాన్సర్, యూనివర్సిటీ ప్రెసిడెంట్ కలిదిండి శశివర్మ, కిమ్స్ పౌండర్ ఛాన్సర్, రాజమండ్రి గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ చైర్మన్, చైతన్య గ్రూప్, గ్రైట్ ఇన్స్టిట్యూషన్ పూర్వపు శాసనమండ సభ్యులు, ప్రభుత్వ విప్పు, ఆంధ్రప్రదేశ్ ఇబీసీ కార్పొరేషన్ చైర్మన్ కే.వి..వి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

## వాడపల్లి దేవస్థానంలో రూ.200 ఆన్‌లైన్ దర్శన టికెట్ విధానం

- క్రమబద్ధమైన దర్శనానికే అమలు
- డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 19:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమలులోకి తీసుకువచ్చిన రూ.200 ఆన్‌లైన్ దర్శన టికెట్ విధానంపై డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు సోమవారం స్పష్టతనిచ్చారు. భక్తులకు క్రమబద్ధమైన, ప్రశాంతమైన దర్శనం కల్పించడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.వాడపల్లి దేవస్థానాన్ని నిత్యం వేలాదిగా భక్తులుదర్శించుకుంటున్న నేపథ్యంలో, దర్శన సమయంలో ఏర్పడుతున్న రద్దీ, దీర్ఘకాలం వేచిచూడాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ఆన్‌లైన్ టికెట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు. ఈ విధానం ద్వారా భక్తులు ముందుగానే టికెట్ బుక్ చేసుకొని, నిర్దేశిత సమయంలో స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీని వల్ల క్యూలైన్లలో గందరగోళం తగ్గి, భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం పొందగలుగుతారని చెప్పారు.

అలాగే దేవస్థానంలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే కొంతమంది సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపట్టామని, భవిష్యత్తులోనూ ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా ఆలయ పరిపాలన ముందుకెళ్తోందని, దర్శనం, అన్నదానం, క్యూలైన్లు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన అన్నారు. వాడపల్లి దేవస్థాన ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించబోమని స్పష్టం చేశారు. భక్తులు ఆన్‌లైన్ దర్శన టికెట్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని, సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కోరారు.

## ఈనెల 23న శ్రీ భారతి విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం.

**-విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 19**:ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ లో ఈనెల 23న 10వ సామూహిక అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు తెలిపారు. అక్షరాభ్యాసం మహోత్సవంలో పరిసర గ్రామాల తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు.వేదపండితులచే శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సరస్వతిదేవిలను పూజించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. శ్రీ భారతి అక్షర స్వీకార మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఈ సందర్భంగా వీరబాబు కోరారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తామని అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com




## శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.. ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంతమందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించి, జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు సరిహద్దు గాంధీ. ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. 'నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసామార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను' అన్న ప్రతిజ్ఞతతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు సరిహద్దు గాంధీ. బాద్షా ఖాన్ గా సరిహద్దు గాంధీ గా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారమును పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారతదేశంలో బ్రిటీష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన పష్టున్ స్వాతంత్ర్య కార్యకర్త. 'బచా ఖాన్' గా ప్రసిద్ధి చెందిన అతను మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు మరియు మిత్రుడు, అయన భారతదేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత అతను జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు'. 'వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉట్మాన్జైలోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ అఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), మరియు 1927 లో యువ ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత , అతను పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం యొక్క లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది, అతను 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు. 1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసుకున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. వారు స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నారు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వారించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని మరియు ఖుదై ఖిద్మత్గర్, మరియు నేను మాత్రమే సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి గౌరవాన్ని తిరస్కరించారు. అతను చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడుతుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడమని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడటానికి ప్రతిజ్ఞ చేయమని ఒప్పించాడు. అతను ఈ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అతని "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సర్వర్లు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి ఒప్పించాడు.

బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారతదేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మంది శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా నిరంతరం కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాదనే అవసరమైన నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్లో పాఠశాలలను తెరిచాడు, మహిళలను సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చాడు మరియు తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రతిజ్ఞ చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయనాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు.మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశారు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు. 'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. చివరకు మీరు మమ్మల్ని నక్కల పాలు చేశారు' అని సీడబ్ల్యూసీను ఉద్దేశించి ఖాన్ వ్యాఖ్యానించాడట. సరిహద్దు ప్రాంతవాసులకు ద్వేషి అయ్యాడు, అటు దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ లు తీవ్రంగా ద్రోహం చేశాయని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు" అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది

శాశ్వతంగా మిగిలిపోతుందని పిలుపునిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటూ పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచిపోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.

# ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం..
# ఇప్పుడు టైమొచ్చింది

గ్రీన్ లాండ్ విషయంలో గడిచిన ఇరవై సంవత్సరాలుగా డెన్మార్క్ ను నాటో హెచ్చరిస్తూనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చెబుతున్నా డెన్మార్క్ పట్టించుకోలేదని ఆరోపించారు. ఇరవై ఏళ్లుగా తాము వేచి చూస్తూనే ఉన్నామని చెబుతూ.. ఇప్పుడు తగిన చర్యలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

గ్రీన్ లాండ్ స్వాధీనం విషయంలో తన వైఖరిని సమర్థించుకుంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. గ్రీన్ లాండ్ ను తమ నియంత్రణలోకి తెచ్చుకోవడం ఖాయమని ఆయన తేల్చిచెప్పారు. రష్యాను ఎదుర్కోవడంలో డెన్మార్క్ విఫలం కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు.ఎలాగైనా గ్రీన్‌లాండ్ ను స్వాధీనం చేసుకుంటామంటూ ఆదివారం ట్రూత్ సోషల్ లో పోస్ట్ పెట్టారు. కాగా, ఈ విషయంలో తమ వైఖరిని వ్యతిరేకించే దేశాలపై టారిఫ్ లు విధిస్తామని హెచ్చరించిన ట్రంప్.. అన్నట్లుగానే ఈయూ కూటమిలోని 8 దేశాలపై 10 శాతం టారిఫ్ లు విధించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ టారిఫ్ లు అమలులోకి వస్తాయని ట్రంప్ స్పష్టం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తొలిరోజే వందేభారత్ ట్రైన్‌లో చెత్త..

- 2 పేజి తరువాయి

వందే భారత్ స్లీపర్ ట్రైన్ లో తొలిరోజు ప్రయాణించిన విశేషాలు చెబుతూ.. ఓ కంపార్ట్ మెంట్లో తోటి ప్రయాణికులు పడేసిన చెత్తను వీడియోలో చూపిస్తూ ఇది ఎవరి తప్పని ప్రశ్నించాడు. కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రీమియం స్లీపర్ క్లాస్ ట్రైన్ ను అందుబాటులోకి తీసుకొచ్చిన రైల్వే శాఖదా.. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించాలని ప్రయత్నించిన ప్రభుత్వానిదా.. అందుబాటులోకి వచ్చిన సదుపాయాన్ని సరిగ్గా వినియోగించుకోలేని మనదా.. ఎవరిది తప్పు? అంటూ నిలదీశాడు.

**అసలు ఏం జరిగిందంటే..**

హౌరా- గువాహటి మధ్య వందేభారత్ తొలి స్లీపర్ ట్రైన్ ను ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 17న ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలిరోజు అందులో ప్రయాణించిన కొందరు ఐస్ క్రీం తినేసి కప్పులను, వాటర్ బాటిల్, టిష్యూ పేపర్లను సీటు వద్దే పడేశారు. దీంతో కంపార్ట్ మెంట్ చెత్తకుప్పలా మారింది. కొత్త రైలులో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినా వినియోగించుకోవాలనే తెలివి లేకుండా, కనీస బాధ్యత లేకుండా ప్రవర్తించారు.

ప్రతీ కోచ్ లో డస్ట్ బిన్ ఏర్పాటు చేసినా కూడా సీట్లో నుంచి లేచి డస్ట్ బిన్ వద్దకు నడవడానికి బద్ధకించారు. సదరు కోచ్ లో ప్రయాణికుల నిర్వాకాన్ని తోటి ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. వైరల్ గా మారిన ఈ వీడియో చూసిన మనకు సివిక్ సెన్స్ అస్సలు లేదంటూ కామెంట్లు పెడుతున్నారు. పబ్లిక్ ప్రాపర్టీని శుభ్రంగా ఉంచుకోవాలనే కనీస స్పృహ లేదని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆఫీస్‌లో రాసలీలలు..
## డీజీపీ ర్యాంకు అధికారి బాగోతం

కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ మహిళతో రాసలీలల వీడియోలు పెను దుమారం రేపుతున్నాయి. తన కార్యాలయంలోనే ఓ మహిళతో అభ్యంతరకర రీతిలో ప్రవర్తించినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను రామచంద్రరావు ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని స్పష్టం చేశారు.గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ రామచంద్రరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అరెస్టయిన నటి రన్యా రావుకు ఈయన సవతి తండ్రి. ఈ కేసు నేపథ్యంలో 2025 మార్చిలో ప్రభుత్వం ఆయన్ను నిర్బంధ సెలవుపై పంపించి, ఇటీవలే తిరిగి విధుల్లోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఙజ=జు) డీజీపీగా పనిచేస్తున్నారు. కాగా, ఈ వీడియోల వ్యవహారంపై న్యాయవాదిని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటానని రామచంద్రరావు మీడియాకు తెలిపారు.

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వీడియోల్లో డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు యూనిఫాంలో ఉండగానే తన అధికారిక ఛాంబర్‌లో ఓ మహిళతో సన్నిహితంగా, అశ్లీల ప్రవర్తనతో కూడిన దృశ్యాలు ఉన్నాయి. ఒక క్లిప్‌లో ఆయన మహిళను ముద్దుపెట్టుకుంటుండగా, మరో వీడియోలో సూట్‌లో ఉండగా భారత జాతీయ పతాకం, పోలీసు శాఖ చిహ్నం ముందు ఇలాంటి ప్రవర్తనే కనబరిచారు. ఈ వీడియోల్లో మహిళ ముఖాన్ని బ్లర్ చేసి, నేపథ్య సంగీతం జోడించి సర్క్యులేట్ చేశారు.

ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు రామచంద్రరావు సోమవారం హోంమంత్రి జి. పరమేశ్వర కార్యాలయానికి వెళ్లారు. అయితే, ఆయనతో భేటీకి మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని హోం శాఖను ఆదేశించారని తెలిసింది.ఈ వీడియోలను ఏడాది క్రితమే చిత్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, వీటిని ఇప్పుడు ఎందుకు విడుదల చేశారనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై మాజీ హోంమంత్రి ఆరగ జ్ఞానేంద్ర స్పందిస్తూ.. సీనియర్ అధికారి ఈ స్థాయికి దిగజారడం సిగ్గుచేటని, ఆయన పోలీసు శాఖను అవమానించారని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# టీం 11 ముఖం చూసి ఎవరైనా
# పెట్టుబడులు పెడతారా?

- 2 పేజి తరువాయి

ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి" అంటూ లోకేశ్ సెటైర్ల వర్షం కురిపించారు.గత 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుందని, దీని ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రావడం గర్వకారణమని, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ఇప్పుడు నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడి, ఢిల్లీని సైతం దద్దరిల్లేలా చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించడం వల్లే తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అభివృద్ధిని జోడించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని లోకేశ్ అన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు నేడు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి కారణం 'బ్రాండ్ సీబీఎన్' అని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబుకు ఉన్న విజన్ కారణంగా ఆయన్ను ఏ విషయంలో అయినా గుడ్డిగా అనుసరించవచ్చని లోకేశ్ అన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కొందరు విమర్శిస్తారని, కానీ భవిష్యత్తులో అవే అభివృద్ధి ఫలాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు జీపీఎస్ లాంటివారని, ఆయన నాయకత్వంలో తామంతా ఒక యంగ్ టీంగా ఎటువంటి ఈగోలు లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఆయన విజన్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు.'బ్రాండ్ సీబీఎన్', 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' వల్లే కంపెనీలు ఏపీకి క్యూ కడుతున్నాయని వివరించారు. గుజరాత్, ఒడిశా మాదిరిగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతున్నాయని, డీఎస్సీ పూర్తి చేయడం, కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించడం వంటి హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు.ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టం చేశారు. చిత్తూరు-కడపను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని లేదా తాము పనిచేస్తున్న కంపెనీలను ఏపీకి తీసుకురావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి టీజీ భరత్, ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు డా. వేమూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ అధికారంలోకి రాగానే
## నారా లోకేశ్‌ను అరెస్ట్ చేస్తాం

నిజంగా ఆయనపై ప్రేమ, గౌరవం చంద్రబాబుకు లేవని ఆరోపించారు.ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఇస్తున్న హామీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని లక్ష్మీపార్వతి అన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రానికి చెందిన మహనీయులకు భారతరత్న ఇప్పించేందుకు కేంద్రంపై పోరాటం చేస్తుంటే... ఎన్టీఆర్ లాంటి మహానాయకుడి విషయంలో చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ఎన్టీఆర్‌పై గౌరవం ఉంటే, కేంద్రంపై ఒత్తిడి చేసి భారతరత్న ఇప్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని అన్నారు. మంత్రి నారా లోకేశ్ పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వైసీపీ అధికారంలోకి రాగానే ఆయనపై ఎంక్వైరీ కమిషన్ వేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. లోకేశ్ ను జైల్లో పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని చెప్పారు. దుర్మార్గులకు అండగా నిలవడం అన్యాయమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- 2 పేజి తరువాయి

పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## కవిత కొత్త పార్టీ...
## రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- 2 పేజి తరువాయి

పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. తన సారథ్యంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు.గతంలో ఏపీలో వైఎస్ జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## ఆ ఘటనలు చాలా వరకు
## మత ప్రమేయం లేనివే

- 2 పేజి తరువాయి

యూనస్ కార్యాలయం వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు చెప్పింది. 71లో 50 ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారని, అంతే సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారని వెల్లడించింది. మరో 21 ఘటనల్లో తగు చర్యలు తీసుకున్నారని తెలిపింది. అన్ని నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్ పేర్కొంది.

**బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్య**

బంగ్లాదేశ్ గణాంకాలను బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ (బీహెచ్‌బీసీయూసీ) ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్ష పడదనే భావనను కలిగిస్తాయని హెచ్చరించింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో మూడు వారాల వ్యవధిలోనే 10 మందికిపైగా హిందువులు హత్యకు గురయ్యారు. దీంతో అక్కడ హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# పొట్టి ఫార్మాట్‌పై ఫోకస్: ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్.. షెడ్యూల్, స్క్వాడ్ వివరాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ పై వన్డే ఫార్మాట్‌లో ఇండియా స్వదేశంలో తొలిసారి సిరీస్ ఓడిపోయింది. డారిల్ మిచెల్ (131 బాల్స్‌లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 137) , గ్లెన్ ఫిలిప్స్ (88 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 106) అద్భుత సెంచరీలకు తోడు బౌలర్లు రాణించడంతో హోల్కర్ స్టేడియంలో ఆదివారం (జనవరి 18) జరిగిన మూడో వన్డేలో కివీస్ 41 రన్స్ తేడాతో ఇండియాను ఓడించింది. ఫలితంగా సిరీస్‌ను 21తో సొంతం చేసుకుంది. తొలి వన్డేలో ఇండియా గెలిస్తే.. రెండు మూడు వన్డేల్లో న్యూజిలాండ్ జయభేరి మోగించింది. వన్డే సిరీస్ ముగియడంతో ఇప్పుడు ఫ్యాన్స్ అందరూ టీ20 సిరీస్ చూడాలని ఆతృత్తగా కనిపిస్తున్నారు. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టీ20 బుధవారం (జనవరి 21) జరగనుంది. వరల్డ్ కప్ ముందు ఇరు జట్లకు ఇదే ఇరు జట్లకు చివరి సిరీస్. జనవరి 21 నుంచి జనవరి 31 వరకు ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఇండియాకు సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ చేయనున్నాడు. మరోవైపు న్యూజిలాండ్ జట్టును మిచెల్ సాంట్నర్ లీడ్ చేయనున్నాడు. ఇండియాపై సిరీస్ గెలుచుకున్న కివీస్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. మరోవైపు టీ20 ల్లో తిరుగులేకుండా దూసుకెళ్తున్న టీమిండియా సిరీస్ నెగ్గుతామనే ధీమాగా కనిపిస్తోంది. ఈ సిరీస్ షెడ్యూల్, రెండు జట్ల స్క్వాడ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 షెడ్యూల్:**

బుధవారం (జనవరి 21): తొలి టీ20: విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, నాగ్‌పూర్

శుక్రవారం (జనవరి 23): రెండో టీ20: షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం, రాయ్‌పూర్

ఆదివారం (జనవరి 25): మూడో టీ20: బర్సపారా క్రికెట్ స్టేడియం, గౌహతి

బుధవరం (జనవరి 28): నాలుగో టీ 20:వైఎస్ రాజశేఖర రెడ్డి ACA`VDCA క్రికెట్ స్టేడియం, విశాఖపట్నం

శనివారం (జనవరి 31): ఐదో టీ20: గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, తిరువనంతపురం

**ఇండియా స్క్వాడ్:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (తొలి మూడు టీ20లు), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, ఇషాన్ కిషాన్

**న్యూజిలాండ్ స్క్వాడ్:**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, కైల్ జామిసన్, బెవాన్ జాకబ్స్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ రాబిన్సన్, ఇష్ సోధి

# ఆరు నెలలు ఆగాల్సిందే: రోహిత్, కోహ్లీ కనిపించేది అప్పుడే.. టీమిండియా నెక్స్ట్ వన్డే షెడ్యూల్ ఇదే

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మళ్ళీ ఎప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లో కనిపిస్తారో అని ఫ్యాన్స్ ఎదురు చూపులు చూస్తున్నారు. రోకో జోడీ సూపర్ ఫామ్ లో ఉండడంతో వీరి ఆటను చూడడానికి ఫ్యాన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ ఒకటే ఫార్మాట్ ఆడడంతో వన్డే షెడ్యూల్ పై ఎదురు చూడాల్సిన పరిస్థితి. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ ను ఇండియా 1-2 తేడాతో ఓడిపోయింది. ఆదివారం (జనవరి 18) ఇండోర్ వేదికగా హోల్కర్ క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 41 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. కివీస్ తో సిరీస్ ముగిశాక ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ ఏంటో ఫ్యాన్స్ తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ జూలై లో ఇంగ్లాండ్ తో ఆడాల్సి ఉంది. భారత క్రికెట్ జట్టు 2026లో వైట్-బాల్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో టూర్ కు వెళ్లనుంది. ఇందులో భాగంగా మొత్తం 8 మ్యాచ్ లు ఆడనుంది. మొదట 5 టీ20 మ్యాచ్ లు ఆ తర్వాత 3 వన్డేలు జరగనున్నాయి. జూలై 14 నుంచి 19 మధ్య వన్డే సిరీస్ జరుగుతుంది. మూడు వన్డేలు బర్మింగ్‌హామ్, కార్డిఫ్, లండన్‌లో జరుగుతాయి. జూలై 4, జూలై 7, జూలై 9, జూలై 11 న వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. మాంచెస్టర్, నాటింగ్ హోమ్, బ్రిస్టల్, సౌతాంప్టన్ వేదికలుగా ఈ మ్యాచ్ లు జరుగుతాయి.

ప్రస్తుతం ఇండియా న్యూజిలాండ్ తో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడడానికి సిద్ధంగా ఉంది. ఆ తర్వాత ఫిబ్రవరి లో టీ20 వరల్డ్ కప్ జరగుతుంది. మార్చ్ నుంచి మే వరకు ఐపీఎల్ లో ప్లేయర్స్ బిజీ కానున్నారు. ఐపీఎల్ తర్వాత 2026 జూన్ లో ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఉన్నట్టు చర్చలు నడుస్తున్నాయి. అయితే వీటి గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. జూలై లో ఇంగ్లాండ్ తో ఇండియా తమ తదుపరి సిరీస్ ఆడడం ఖాయంగా మారింది. అంటే కోహ్లీ, రోహిత్ ను చూడడానికి మరో 6 నెలల పాటు ఆగాల్సిందే.

ఇటీవలే న్యూజిలాండ్ తో ముగిసిన వన్డే సిరీస్ లో రోహిత్ శర్మ పెద్దగా ఆకట్టులేకపోయాడు. మూడు మ్యాచ్ ల్లో వరుసగా 26, 24, 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే సమయంలో కోహ్లీ మాత్రం అద్భుతంగా రాణించాడు. సిరీస్ తొలి మ్యాచ్ లో కోహ్లీ 91 బంతుల్లో 93 పరుగులు చేశాడు. రెండో మ్యాచ్‌లో 29 బంతుల్లో 23 పరుగులకు ఔటయ్యాడు. ఆదివారం (జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన చివరి వన్డేలో 108



బంతుల్లో 124 పరుగులు చేశాడు. ఓవరాల్ గా మూడు మ్యాచ్ ల్లో 80 యావరేజ్ తో 240 పరుగులు చేశాడు.

**ఇండియా, ఇంగ్లాండ్ 2026 వన్డే, టీ20 షెడ్యూల్:**

జూలై 14: మొదటి వన్డే – ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్, సాయంత్రం 5:30

జూలై 16: రెండవ వన్డే – సోఫియా గార్డెన్స్, కార్డిఫ్, సాయంత్రం 5:30

జూలై 19: మూడవ వన్డే – లార్డ్స్, లండన్, మధ్యాహ్నం 3:30

**టీ20 సిరీస్ షెడ్యూల్:**

జూలై 1: మొదటి టీ20 బ్యాంక్స్ హోమ్స్ రివర్‌సైడ్, దర్హామ్, రాత్రి 11 గంటలకు


జూలై 4: 2వ టీ20 – ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్, రాత్రి 7 గంటలకు

జూలై 7: 3వ టీ20 ట్రెంట్ బ్రిడ్జ్, నాటింగ్‌హామ్, రాత్రి 11 గంటలకు

జూలై 9: 4వ టీ20 – సీట్ యునిక్ స్టేడియం, బ్రిస్టల్, రాత్రి 11 గంటలు

జూలై 11: 5వ టీ20 యుటిలిటా బౌల్, సౌతాంప్టన్, రాత్రి 11 గంటలు

# ఇండియా, ఆస్ట్రేలియా కాదు.. వరల్డ్ కప్ గెలిచేది ఆ జట్టే: దిగ్గజ క్రికెటర్ జోస్యం







**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే టీమిండియాతో పాటు దాదాపు అన్ని జట్లు వరల్డ్ కప్ కు తమ స్క్వాడ్ ను ప్రకటించేశాయి. వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి 20 జట్లు పోటీ పడుతుండడంతో ఈ మెగా టోర్నీకి భారీ హైప్ నెలకొంది. ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఈ మెగా టోర్నీలో ఫేవరేట్ గా బరిలోకి దిగుతున్నాయి. 2026 టీ20 వరల్డ్ కప్ ఇండియా లేదా ఆస్ట్రేలియా లేదా ఇంగ్లాండ్ గెలుచుకుంటుందని భావిస్తుంటే ఇంగ్లాండ్ దిగ్గజ క్రికెటర్ మైకెల్ వాన్ జోస్యం ప్రస్తుతం వైరల్ అవుతోంది. టీ20 వరల్డ్ కప్ ముందు మైకెల్ వాన్ మాట్లాడుతూ వరల్డ్ కప్ గెలిచే జట్టును చెప్పి కొంచెం ఆశ్చర్యానికి గురి చేశాడు. తాజాగా టీమిండియాకు షాక్ ఇచ్చి వన్డే సిరీస్ ను 2-1 తేడాతో గెలుచుకున్న న్యూజిలాండ్ జట్టు వరల్డ్ కప్ గెలవగలదని వాన్ అభిప్రాయపడ్డాడు. వాన్ ఎక్స్ లో ఇలా రాసుకొచ్చాడు. "న్యూజిలాండ్ టీ20 వరల్డ్ కప్ గెలవొచ్చు. ఆ జట్టులో ఎప్పుడూ బలమైన ప్లేయర్స్ ఉంటారు. ఈ సారి వరల్డ్ కప్ కొడుతుంది". అని వాన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు. ఈ సారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**మహిరా శర్మ: యూత్‌ఫుల్ ఆకర్షణ, పెరుగుతున్న స్టార్‌డమ్**



# 100 కోట్లు.. బాలయ్య, నాగ్ నెక్ట్స్ ప్లాన్స్ తో సాధ్యమేనా?





టాలీవుడ్ సీనియర్ హీరోలు నందమూరి బాలకృష్ణ, కింగ్ నాగార్జున ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలయ్య.. ఇప్పుడు డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వీరసింహారెడ్డి సినిమా రాగా.. ఇప్పుడు మరోసారి కలిసి సినిమా చేస్తున్నారు.పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్ ఇప్పటికే రిలీజ్ అయ్యి.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై ఆడియన్స్ తోపాటు అభిమానుల్లో సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. 2026 దసరాకు ఆ సినిమాతో బాలయ్య ప్రేక్షకుల ముందుకు రానున్నారని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా చేస్తున్నారు. చివరగా శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కూలీ మూవీతో థియేటర్స్ లో సందడి చేసిన ఆయన.. ఇప్పుడు రా కార్తీక్ దర్శకత్వంలో కింగ్ 100 చేస్తున్నారు. యాక్షన్ ఫ్యామిలీ డ్రామాగా సినిమా ఉండనుందని తెలుస్తోంది. నాగ్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ మూవీ కావడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే ఇప్పుడు బాలయ్య, నాగ్ షూటింగ్స్ లో పాల్గొంటుండగా.. సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. వారిద్దరూ రూ.100 కోట్ల షేర్ మార్క్ ఎప్పుడు అందుకుంటారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే కెరీర్ లో కొన్ని వందల సినిమాలు చేసిన వారు.. రూ.100 కోట్ల షేర్ ను ఏ మూవీతో కూడా సాధించలేదు. కానీ టాలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోలు ఆ ఘనత అందుకున్నారు.సీనియర్ హీరోల్లో చిరంజీవి, వెంకటేష్ తోపాటు ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ సహా పలువురు రూ.100 కోట్ల షేర్ ను ఆయా చిత్రాలతో ఇప్పటికే సాధించారు. అందుకే ఇప్పుడు బాలకృష్ణ, నాగార్జున వంతు మాత్రమే మిగిలింది. దీంతో తమ అప్ కమింగ్ మూవీస్ తో వారిద్దరూ ఆ మార్క్ ను అందుకోవాలని అంతా కోరుకుంటున్నారు.నిజానికి బాలయ్య.. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి సినిమాలతో రూ.100 కోట్ల షేర్ దగ్గరకు వెళ్లి ఆగిపోయారు. నాగార్జున కూడా సేమ్ అంతే. ఆయన నటించిన సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు వంటి సినిమాలు రూ.70 కోట్ల షేర్ వరకు రాబట్టాయి. అందుకే ఇప్పుడు అప్ కమింగ్ మూవీలతో రూ.100 కోట్ల షేర్ మార్క్ ను నాగ్, బాలయ్య అందుకుంటారో లేదో అన్నది వేచి చూడాలి.

**నుపుర్ సనన్ ఆమె హల్దీ వేడుకలో పసుపు రంగులో మెరుస్తుంది**



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965